# హిందూసుందరి

శా॥ శ్రీసంభావితవాక్యసంపదలచేఁ-జెన్నొందిసాధ్వీమనో
ల్లాసంబేర్పడసేయుచున్విమలశీ-లంబొప్పఁగా వైదుషీ
వ్యాసంగంబులవైరవృత్తులెడపు-న్సాహాయ్యయై కాన, సం
తోసంబొందికొనందుసుందరులుహిం-దూసుందరీరత్నముల్॥

☞ ఇది ప్రత్యేకము హిందూస్త్రీలకొఱకు మాసమునకొకసారి ప్రచురింపఁబడును.

సం॥ 2 ) డిశంబరు. 90 ( సం॥ 9

## —(*)స్వవిషయము(*)—

ప్రియసోదరీరత్నములారా? దాదాపుగ రెండువత్సరములనుండి మాచే ప్రచురింపఁబడుచున్న హిందూసుందరి పత్రికకు నానాటికి మంచి దశకలుగుచుండుట కత్యంత కుతూహలమొందుచున్నాము. ప్రథమమున నీపత్రిక యొక కాంతామణి యాధిపత్యముక్రింద బ్రచురింప నెంతప్రయత్నించినను మాయుద్యమము నిష్ప్రయోజనమగుటయేగాక, తుదకొక రిద్దరు కాంతామణులు వ్రాసిన వ్యాసములనైన దొలిసంచికయందుచొప్పత్తి ప్రచురింపలేకపోతిమి. సుందరి జన్మకాలనక్షత్రవిశేషముననో, సుందరాంగులకు సుందరిపైగల యభిమానముననో, క్రమక్రమముగ నట్టి దుర్దశతొలగి నేటికీసుందరికి దాదాపుగ ముప్పదిమంది కులస్త్రీలుపవిలేఖరులుగనున్నారు. మేమీవ్యాసమింతవరకు వ్రాయువరకీదినము వచ్చిన లేఖలయందొక లేఖవిప్పిజూడ వేరొక మహదైశ్వర్య మీసుందరికి బట్టినటుల దోచినది. ఇంతవరకును ఈరాజధానిలోని జమీందారీ స్త్రీలనేకులీపత్రికను గైకొనుచుండిరిగాని ఒక్కరైన ఒకవ్యాసము

వ్రాయువారు లేకపోయిరి. నేటిదినమట్టికొఱంతయుదీరెను. గోదావరి జిల్లా వల్లూరుసంస్థానాధీశ్వరులగు మహారాజశ్రీ శ్రీ, రాజాబొమ్మదేవర వెంకటనరశింహనాయుబహద్దరు జమీందారువారి యగ్రపుత్రికయగు శ్రీరాజా బొడ్డు రాజ్యలక్ష్మీదేవమ్మగారు తమకు గలిగిన సహజోత్సాహంబున ఒకసమస్యం బూర్తిచేసిబంపిరి. ఈయమ విద్యావతియని వినుటయేగాని స్వలిఖిత వ్యాసములంగను భాగ్యమబ్బినదిగాదు. శ్రీ, రాజ్యలక్ష్మీదేవమ్మగారి యనుగ్రహమున మాసుందరి లక్ష్మీసరస్వతుల వెంటనుంచుకొని జమీందారీగృహముల స్వేచ్ఛగాసంచరించి వారందించు వ్యాసముల నూతనాలంకారిణియై చదువరుల మనంబు లాకర్షింపగలదని నిర్భయముగా వాక్రుచ్చ సాహసింపుచున్నారము.

సంతోషదినములలో సంతోషమును కష్టదినములలో కష్టములును హెచ్చుచుండుట లోకప్రసిద్ధమేకదా? మాసుందరికిపుడు సంతోష. దినములు గాన వేరొకసంతోషవార్త వినవచ్చినది ఇంతక్రితము రాజామునందును ఇపుడు చోడవరమునందునను డిస్ట్రిక్టుమునసబుగానున్న మ॥ రా॥శ్రీ నాభి రామమూర్తిపంతులవారి యగ్రపుత్రికయగు సీతారాబాయి మున్నగు గ్రంథములరచించి కుగ్రామమందైనను కులస్త్రీలనేకుల పోగుచేసి విద్యాదానముచేయుచు ఆయాస్త్రీలఅభివృద్ధికొఱకేడెనిమిదివందలగ్రంథముల భాండాగారమేర్పరచి సుశీలయై పండిత రామాబాయి సరస్వతిం బోలు శ్రీమతి మొసలికంటి రామాబాయమ్మగారును అమ్ములపొదియందదాగియుండిన అరటిమొవ్వువలె అమితమైన ఘోషాకుటుంబమున దొరతనమువారిచే విశేష గౌరవములనందిన తండ్రికడుపునబుట్టి బాల్యముననే భర్తంగోలుపోయి విద్యావివేకములయందెల్లెడల రామాబాయమ్మగారి సహచారిణియై యచిరకాలముననే బాలవితంతువను నవీననవలంబ్రచురించి ప్రఖ్యాతినొందియున్న శ్రీమతి వెంపలి శాంతాబాయమ్మగారును సుందరి కధిపతులై ఆంధ్రదేశమున పత్రికాధిపత్యము వహిం

చిన వనితారత్నమొక్కరైనను లెక్కకుగానిపించకుండిరను నపవాదభాష బద్ధకంకణులై యుండిరనుటకెంతయు సంతసించుచు నిటుపై నీసుందరికా కాంతారత్నముల నిర్వురను ప్రథమద్వితీయ ప్రధానలేఖకురాండ్రగ జేసి ఎప్పటివలె సుందరికార్యనిర్వాహకభారమంతయు నాపైనిడుకొని సుందరికీర్తిపై నూతనవికాసము దెచ్చుటకై యోచించి యిట్టిపద్ధతి నవలంబించితిమి. సుందరి కార్యభారముబూనిన శ్రీమతి రామాబాయమ్మగారును శాంతాబాయమ్మగారును నిలకడగా నొకగ్రామమునందుండక కొంతకాల మత్తవారింటను కొంతకాలము పుట్టినింటను నుండుట తటస్థించునుగాన వారిరువుర పేరట ప్రత్యేకముగ వ్రాయదలచువారును హిందూసుందరి పత్రికకు వ్యాసములు వ్రాసి బంపువారును చందాధనమంపువారు మరియేవిషయము ప్రత్యుత్తరములను కోరనపేక్షించువారైనను హిందూసుందరి పత్రికాధిపతులు ఏలూరు గోదావరిజిల్లా అని వ్రాయుచుండిన ప్రత్యేక మాకాంతారత్నములకు బంపనవసరముగల లేఖలట్టికుబంపుచు కొదువలేఖలను కార్యస్థానమునుండియే ప్రత్యుత్తరము లీయబడుచుండును.

సత్తిరాజు సీతారామయ్య.
మానేజింగు ఎడిటర్లు హిందూసుందరి.

## విజ్ఞాపనము.

విద్యావివేకసంపన్నులరగునో సోదరీమణులారా? ఏతత్పత్రికాముఖమునమన సోదరులగు పత్రికాధిపతులచే వ్రాయబడినవ్యాసముచదివియుంటిరిగదా? ఏతత్పత్రికాకార్యనిర్వాహకభారము మేమిర్వురము వహించియుత్సాహాదరీమణుల కానందదాయకమగు నటుల సుందరిపత్రికను బ్రచురింపగల సామార్థ్యము మాయందరుదైనను మనవిద్యాభివృద్ధిని గూర్చిస్వకాయకష్టమునకోర్చి చేతివిత్తము వెచ్చించి నానావిధముల

పాటుబడుసోదరున కుడుతాభక్తియనినటుల నాసోదరునిచే కోరబడిన పత్రికాధిపత్యమునకే నంగీకరింప ననుట నీతిగాదను నీతివాక్యమే మమ్మీకార్యమునకు బ్రోత్సాహపరచినది. ఇట్టిప్రయత్నమాయనకిది క్రొత్తగాదుపత్రికప్రచురించుట కారంభించినదాది సుందరిపత్రిక కధిపతిసుందరియేయైన బంగారమునకు పరిమళమబ్బినటుల ప్రకాశించుటయేగాక, చిరకాలమునుండి మనకుటుంబముల నణగియున్న సిగ్గునుదొలగద్రోసి యథేచ్ఛగపత్రికాకార్యనిర్వాహకపందనేక పవిత్రాంగనలు చేయూతయై చక్కనివ్యాసములను వ్రాసిబంపుటలో జంకువిడచెదరనియును, పత్రికాధిపతులు పరపురుషులగుటచే పతులయనుజ్ఞ బడయక పత్రికాకార్యములకుసైదోడై నుత్తరప్రత్యుత్తరములనడపుటకనేక సుందరులందంద సందేహించుచుండిరనియు, తాముపైనుండి ఎప్పటివలె సుందరిని నడుపుటకన్నివేళల దగుసలహాలనందిచ్చి అపఖ్యాతిరాకుండగా పాడెదమనియు అభయమిచ్చుటచేతను, చిరపరిచితలగు వనితామణులనేకులు ప్రోత్సాహపరచుటచేతను ఏతత్పత్రికాధిపతులగు సోదరునియాజ్ఞనుశిరసావహింపవలసినవారమైతిమి. సుందరికార్యములనన్నిటిని మీరేనిర్వహింపరాదాయనినఅబలలమగు మనకట్టిసర్వాధి కారముగిలిగిన నెట్లుకాపాడగలుగుదుమోయనిమనముల మీరూహించుకొనిన-బోధపడకమానదు. పరపురుషుడని మనలోగొందరు స్త్రీరత్నము లుత్తరములు వ్రాయుటకొల్లు సందేహించుచుండిరో యటులనే దేశదేశములనుండు నానాతరగతిపురుషులతోనుత్తర ప్రత్యుత్తరముల నన్యభాషల నడుపమనబోటి బోటులకెట్లుసాధ్యమగును.

సోదరసాన్నిధ్యమున పత్రికాకార్యనిర్వాహక కృత్యముల తెలియంగెఱింగిన మేమా గష్టముల నుడువదలంచిన ఇట్టి సుందరి పత్రికలైదు నింపవచ్చును. అట్టి దుర్భరభారమంతయు తలనిడుకొని సంచరించుటకు తగినటుల మనదేశము మంచిస్థితికింకను మారలేదు. అందుననే

మాకగ్రసోదరుడగు నే తత్పత్రికాధిపతి సహాయమింకను గొంతకాలము పేక్షించి పత్రికనడుపుటయే శ్రేయమని మనస్సాక్షిబోధించినది. మేమెల్లకాల మొక్కచోనుండువారముగాముగానసుందరి సంబంధమున బంపులేఖలన్నియు హిందూసుందరి పత్రికాధిపతులు ఏలూరు, గోదావరి జిల్లాయని వ్రాయవలెను. ఆయావిషయములంబట్టి మాయువ్వురియందే నైన ప్రత్యుత్తరము లిచ్చుచుందుము. పత్రికలకు వ్యాసములువ్రాసి ప్రచురించుటయే తప్పుగానెంచు నీకాలమున భ్రాతృప్రేరితులమై పత్రికాధిపత్యమువహించిన మాయెడ విద్యావతులమితవాత్సల్యమున సర్వవిధములతోడ్పాటగుదురని కోరుచున్నాము. ఇట్లు,

(మొసలికంటి, రామాబాయమ్మ)

(వెంపలి, శాంతాబాయమ్మ)

## —*:ఆచారము:*—

కాంతామణులారా!

మనపూర్వులాచారమును శుచికొరకును శరీరారోగ్యముకొరకును నేర్పరచిరి నానాటికి మనయాచారము దురాచారముగమారి యుద్దియే సదాచారమనివాదించుచు యంధపరంపరగా యాచారదాసులమై తదనుగుణముగా బ్రవర్తింపుచు లెక్కకుమిక్కుటమగు నిక్కట్టులను లోనగుచున్నాము. మనశాస్త్రమునందు సువాసినులు మాటిమాటికి యాచారముకొరకై శిరస్నానముజేయుట దోషమని చాటుచుండనది నిర్లక్ష్యబెట్టి కాలికి గాజుపెంకుతగిలెననియు బల్లిపైబడెననియు మడిగట్టియుండ శూద్రుడుగానుపించెననియు మొదలుగాగల మూఢాచారములచే దినమునకు పదిసార్లుస్నానములుజేసి జేజేతుల దేహమును రుగ్మతలపాలుజేయుచున్నాము. తడిపినంతమాత్రముననే వస్త్రము మడియగునను భ్రమచే మలినపూరితమగు వస్త్రములు నీటముంచి మాటి